# ముఖ్యమంత్రి కార్యాలయము

## తెలంగాణ ప్రభుత్వం

పత్రికా ప్రకటన-1 31, డిసెంబరు, 2014

తెలంగాణ జెన్‌కో ఆధ్వర్యంలో తలపెట్టిన విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టులను నిర్ణీత వ్యవధిలో పూర్తి చేయాలని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు కోరారు. విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టులకు అయ్యే వ్యయానికి సంబంధించిన నిధులను ఎప్పటికప్పుడు విడుదల చేస్తామన్నారు. ప్రభుత్వ రంగమే పూర్తి స్థాయిలో విద్యుత్ ఉత్పత్తి చేయాలన్నది తన అభిమతమని సిఎం చెప్పారు.

క్యాంపు కార్యాలయంలో బుధవారం ముఖ్యమంత్రి జెన్‌కో చేపట్టిన విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల నిర్మాణ బాధ్యతలు స్వీకరించిన బిహెచ్ఇఎల్‌కు మొదటి విడత నిధులు అందించారు. రూ. 3,810 కోట్లతో కొత్తగూడెంలో 800 మెగావాట్లు, మణుగూరులో రూ. 4,200 కోట్లతో 1080 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను బిహెచ్ఇఎల్ నిర్మిస్తున్నది. నిర్మాణ వ్యయానికి సంబందించిన మొదటి విడత రూ. 350 కోట్ల చెక్కును ముఖ్యమంత్రి బిహెచ్ఇఎల్ సిఎండి ప్రసాదరావుకు అందించారు. విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల నిర్మాణాన్ని, ప్రభుత్వ రంగ సంస్థలకే అప్పగించడం ద్వారా పారదర్శకత, ఉంటుందని తాను భావిస్తున్నట్లు ముఖ్యమంత్రి చెప్పారు. తెలంగాణ రాష్ట్రాన్ని మూడేళ్లలో కరెంటు కోతలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని ప్రకటించిన నేపథ్యంలో జెన్‌కో, భేల్‌పై చాలా బాధ్యత వుందన్నారు. ఖమ్మం జిల్లా కొత్తగూడెం, మణుగూరు విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల నిర్మాణ పురోగతిని సమీక్షించారు. ప్లాంట్లకు సంబంధించిన డిజైన్లు, బాయిలర్లు,టర్బయిన్ల నిర్మాణ ప్రతిపాదనలు సిద్దమయ్యాయని,సివిల్ వర్క్‌శరవేగంగా పూర్తి చేయడానికి అవసరమైన నేపథ్యం సిద్దంగా ఉందని భెల్ సిఎండి ప్రసాదరావు తెలిపారు. మణుగూరులో రెండేళ్లలో, కొత్తగూడెంలో మూడేళ్లలో ప్లాంట్లు సిద్దం అవుతాయని వివరించారు. ఈ రెండు ప్లాంట్ల నిర్మాణంతో పాటు, ఆదిలాబాద్ జిల్లా జైపూర్‌లో కూడా పనులు వేగవంతం చేయాలన్నారు. నల్గొండ జిల్లాలో కూడా 7600 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల స్థాపనకు అవసరమయ్యే పర్యావరణ అనుమతులు త్వరలో సాధిస్తామనిచెప్పారు.

మంత్రులు కె.తారకరామారావు, తుమ్మల నాగేశ్వర్ రావు,జగదీష్‌రెడ్డి, జెన్‌కో సిఎండి ప్రభాకర్ రావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

---

సిపిఆర్ఓ టు సిఎం